**MARKING SCHEME - TERM –2**
**TELUGU – TELANGANA (189) CLASS XII - 2021 -22**
**{SHOBHODAYAM AND SAHITHYA CHARITRA}**

**MAX MARKS - 40** **TIME:120 minutes**

**భాగం -1**

**1. మొదటిది–అపరిచితగద్యం-** **4x 2=8**

ఇందులో నాలుగు ప్రశ్నలు ఉంటాయి. <u>అన్నిటికీ</u> సమాధానాలు రెండు లేదా మూడు వాక్యాలలో రాయాలి. ఒక జవాబుకు 2 మార్కుల చొప్పున మొత్తం ఎనిమిది మార్కులు

1. ఆముక్త మాల్యదకు మరొక పేరు యేమిటి? దీని పై గల వాదోపవాదము యేమిటి?

 జ. ఆముక్త మాల్యదకు మరొక పేరు విష్ణు చిత్తీయము.ఈ కావ్యాన్ని రాయలు రచించలేదని పెద్దన గారు రచించారని వాదోపవాదాలు కలవు. -------
ఇలా సమాధానం రాస్తే <u>2 మార్కులు</u> ,
ఒకవేళ సగం సమాధానం రాస్తే <u>1 మార్కు</u>.

2. 'ద" అను శబ్దము పై గద్యాంశములో యే అర్థముతో నున్నది? వైష్ణవ మాట ప్రచారకులు ఎంద రు?

 జ. ద=ఇచ్చునది. వైష్ణవ మాట ప్రచారకులు మొత్తం 12 మంది.
ఇలా సమాధానం రాస్తే <u>2 మార్కులు</u>,
ఒకవేళ సగం సమాధానం రాస్తే <u>1 మార్కు.</u>

3. ఆముక్త మాల్యద ఎవరు రచించారు? దీనిలో ఎన్ని ఆశ్వాసాలు ఉన్నాయి?

 జ. ఈ కావ్యమును శ్రీకృష్ణ దేవరాయలు రచించారు. ఇం దులో ఏడు (7) ఆశ్వాసాలు ఉన్నాయి.
ఇలా సమాధానం రాస్తే <u>2 మార్కులు</u> ,
ఒకవేళ సగం సమాధానం రాస్తే <u>1 మార్కు</u>.

4. ఆముక్తమాల్యద యే సాహిత్య ప్రక్రియ? ఇందులో గల ఉపాఖ్యానాలు ఏవీ?

 జ. ఇది కావ్య ప్రక్రియ కు చెందినది.
ఖాండిక్యకేశిధ్వజోపాఖ్యానము, యామునాచార్య చరిత్ర, మాలదాసరి కథ అనే ఉపాఖ్యానాలు ఉన్నాయి.
ఇలా సమాధానం రాస్తే <u>2 మార్కులు</u>,
ఒకవేళ సగం సమాధానమరాస్తే <u>1 మార్కు</u>.

## <u>వ్యాకరణ విభాగం</u>

**2. అ. <u>ఛందస్సు</u> –** **1 x 3=3**

**ఈ ప్రశ్నలో రెండు పద్య పాదాలు ఉంటాయి. ఒక పద్య పాదానికి గణవిభజన చేసి , గణములను విభజించి, లక్షణములను రాయాలి. గణముల విభజనకు <u>ఒకమార్కు</u> , గుర్తింపునకు <u>ఒక మార్కు</u>, లక్షణములకు <u>ఒక మార్కు</u> . మొత్తం 3 మార్కులు.**

**1) తనువున విరిగిన యలుగుల**
**ననుపున బుచ్చం గ వచ్చు : నతి నిష్ఠు రతన్**

**జ. ఇది కంద పద్యం – గా ,భ ,జ,స , నల గణములు.**
**నాలుగవ గణములోని మొదటి అక్షరమునకు ఏడవ గణములోని మొదటి అక్షరమునకు యతి ప్రాస కలదు.**
**గణవిభజనకు – <u>1 మార్కు</u>**
**గణములు రెండు పాదములలో గుర్తిస్తే - <u>1 మార్కు</u>**
**లక్షణములు రాస్తే <u>1 మార్కు</u> - మొత్తం 3 మార్కులు**

**OR**

**2) మాలకరి పుష్పములుగోయు మాడ్కి , దేటి**

**జ. తేటగీతి పద్యం –ఒక సూర్య గణము, రెండు ఇంద్ర గణములు, రెండు సూర్య గణములు.**
**ఒకటవ గణములోని మొదటి అక్షరమునకు, నాలుగవ గణములోని మొదటి అక్షరము న కు యతి.**
**గణవిభజనకు – <u>1 మార్కు</u>**
**గణములు గుర్తిస్తే - <u>1 మార్కు</u>**
**లక్షణములు రాస్తే <u>1 మార్కు</u> -మొత్తం 3 మార్కులు**

**2. ఆ. <u>అలంకారంలో 2 ప్రశ్నలు ఉంటాయి</u> .** **1 x 3=3**

**ఒక ప్రశ్నకు జవాబు రాయాలి . ప్రశ్నకు మొత్తం 3 మార్కులు – అలంకారమును గుర్తిస్తే <u>ఒక మార్కు</u> , సూత్రం రాసి , అన్వయం చేస్తే <u>2 మార్కులు</u> .**

**1) మా బావిలోకి దిగినట్లయితే పాతాళవాసుల సంభాషణలు వినవచ్చు.**

**జ. ఇది అతశయోక్తి అలంకారము –గుర్తిస్తే <u>1 మార్కు</u>**

చెప్పవలసిన దాన్ని ఎక్కువ చేసి చెప్పటం,గొప్పగా చెప్పటం- అతిశయోక్తి –సూత్రం రాస్తే - <u>1 మార్కు</u>
అనయం రాస్తే - <u>1 మార్కు</u>

**OR**

2) రాజు కువలయానందకరుడు.
జ. శ్లేషా లంకారం అని గుర్తిస్తే - <u>1 మార్కు</u>
అనేకార్థాలను ఆశ్రయించినయుండిన యెడల అది శ్లేషాలంకారం – సూత్రం రాస్తే - <u>1 మార్కు</u>
అన్వయం రాస్తే - <u>1 మార్కు</u>

## <u>భాగం –2</u>

3. గద్య భాగానికి చెందిన రెండు ప్రశ్నలు ఉంటాయి. 1 x4=4
<u>ఒక ప్రశ్న</u>కు జవాబు రాయాలి . మొత్తము నాలుగు మార్కులు.

అ) విప్లవ పంథాలో నడిచిన శాంతి ఘోష్ , సునీతా చౌదరీలను గురించి తెలుపండి?

జ. జాతీయోద్యమంలో స్త్రీలు –తిరునగరి జానకీ దేవి – తెలంగాణ

విమోచనోద్యమ నవలల్లో స్త్రీ చైతన్యం వంటి వివరాలకు, కలకత్తాకు చెందిన విప్లవ పంథా లో శాంతి ఘోష్ , సునీతా చౌదరీల పాత్ర కొమెల్ల మెజిస్ట్రేట్ ను చంపడం , డాక్టర్ గా, సాహితీ వేత్తగా సేవలు వంటి విషయవివరణకు - <u>2 మార్కులు</u>
<u>శైలికి</u> - <u>1 మార్కు</u>
భాషానైపుణ్యాలకు - <u>1 మార్కు</u>

**OR**

ఆ) హైదరాబాద్ స్టేట్ లో స్వాతంత్ర్యపోరాటంలో స్త్రీల పాత్రను తెలుపండి?

జ. జాతీయోద్యమంలో స్త్రీలు – తిరునగరి జానకీ దేవి –తెలంగాణ

విమోచనోద్యమ నవలల్లో స్త్రీ చైతన్యం వంటి వివరాలకు, జ్ఞాన కుమారి హేడయా, దుర్గాబాయి దేశ ముఖ్. సుమిత్రాదేవి, సంగం లక్ష్మీ బాయిల సేవలకు సంబంధించిన షయవివరణకు - <u>2 మార్కులు</u>
<u>శైలికి</u> - <u>1 మార్కు</u>

భాషానైపుణ్యాలకు - 1 మార్కు

4. ప్రతిపదార్థం లేదా వ్యాస ప్రశ్న – మొత్తం నాలుగు మార్కులు – 1 x4=4

అ) పద్యం-బెజ్జమహాదేవిలోనిది
 జ. బెజ్జమహాదేవి కథ =పాల్కురికి సోమనాథుడు – బాసపురాణం – తృతీయాశ్వాసం. ప్రతి పదార్థంలో కవి, గ్రహించబడిన గ్రంధము మరియు పాఠం యొక్క పేర్లు రాస్తే - 1 మార్కు .
ప్రతి పదార్థం అన్వయపూర్వకంగా రాస్తే - 3 మార్కులు.

OR

ఆ) వ్యాసరూప ప్రశ్న రవ్వాల పతాక పాఠం లోనిది.
జ. కవి తిరుమల శ్రీనివాసా చార్య, రవ్వలపతాక పాఠం, రవ్వలపాతాక గ్రంథం -గ్రహించబడిన గ్రంధము మరియు పాఠం యొక్క పేర్లు రాస్తే - 1 మార్కు ,
సారాంశ వివరణకు - 2 మార్కు లు .
భాషానై పుణ్యములు, శైలికి - 1 మార్కు .

## భాగం-3

5. నాటక ప్రవంతి కి సంబంధించిన రెండు ప్రశ్నలలో ఒకప్రశ్నకు 80 పదాలలోసమాధానము రాయాలి. నాలుగు మార్కులు ఉంటాయి. 1 x4=4

అ. స్వాతంత్ర్య వాహిని నాటక సారాంశము రాయండి.
జ. దాశరధి కృష్ణమాచార్య రచయిత పరిచయం రాస్తే 1 మార్కు ,
నాటక సారాంశము,సందేశము వివరిస్తే 2 మార్కులు
భాషా నైపుణ్యములకు , శైలికి - 1 మార్కు

OR

ఆ. స్వాతంత్ర్య వాహిని నాటకంలో పాత్రలను పరిచయం చేయండి.
జ. దాశరధి కృష్ణమాచార్య రచయిత పరిచయం రాస్తే - 1 మార్కు ,
సరస్వతి, రాఘవయ్య, రంగనాథం, రంగారావు, వెంకటరామయ్య, గోపాలం వంటి పాత్రల క్లుప్త పరిచయానికి మరియు విషయ వివరణకు - 2 మార్కులు.
భాషా నైపుణ్యములకు , శైలికి - 1 మార్కు

6. సాహిత్య చరిత్రకి (దాశరథి , శ్రీశ్రీ ) సంబంధించిన రెండు ప్రశ్నలలో ఒక ప్రశ్నకు సమాధానము 100 పదాలలో రాయాలి. అయిదు మార్కులు.

**1 x 5 =5**

- కవి జీవితంగురించి - <u>1 మార్కు</u>
- కవి యేవేని రెండు రచనలు అయినా పేరుకొంటే - <u>1 మార్కు</u>
- కవి రాసిన ఒక గ్రంథం నుండి కొన్ని కవితలను లేదా ఒకటి రెండు పద్యాలు ఉదాహరిస్తూ విషయ వివరణ చేస్తే - <u>3 మార్కులు</u>

## <u>భాగం-4</u>

7. మూడు సాధారణ వ్యాసాలలో ఒకదానికి సమాధానం 100 పదాలలో రాయాలి. **1 x 5 =5**

- ప్రారంభం, విషయ వివరణ , గణాంకాలు, లాభనష్టాలు, రకాలు, పద్ధతులు, నియంత్రణ ,నిర్మూలనాంశాలు పై చర్చ, ఆ పై ప్రభుత్వ, ప్రసారసాధనాల పాత్ర, ముగింపు, స్వీయాభిప్రాయాలు వంటి అంశాలని చర్చిస్తే - <u>3 మార్కులు</u>
- భాషానైపుణ్య ములు,జాతీయాలు,సామెతల ప్రయోగం వంటి వానికి - <u>1 మార్కు</u>
- <u>శైలికి</u> - <u>1 మార్కు .</u>

8. అనువాదానికి 4 మార్కులు .

- మక్కీకి మక్కీ గా కాకుండా భావం చెడకుండా విషయమును స్వేచ్ఛగా అనువదిస్తే - <u>3 మార్కులు</u>
- భాషానైపుణ్యములకు , శైలికి - <u>1 మార్కు</u>

*********